మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :25 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 21-06-2024 పేజీలు :4 వెల : 2రూ

# తెలంగాణ కేబినెట్ విస్తరణ..

## ‘ఆ నలుగురికి’ మంత్రులుగా ఛాన్స్..!


- ‘ఆ నలుగురికి’ మంత్రులుగా ఛాన్స్..!
- త్వరలో తెలంగాణ కేబినెట్ విస్తరణ
- కొత్తగా నలుగురికి మంత్రులుగా ఛాన్స్
- తెరపైకి వస్తున్న పేర్లు
- తెలంగాణ మంత్రివర్గ విస్తరణ



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో ఎన్నికల హడావుడి ముగిసింది. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలకే పార్లమెంట్ ఎన్నికలు రాగా.. అవి కూడా పుర్తి కావటంతో ప్రభుత్వం పాలనపై దృష్టి సారించింది. అందులో భాగంగా పూర్తిస్థాయి మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోగా..ఆయనతో పాటు మరో 11 మంది మాత్రమే మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ కేబినెట్‌లో 18 మంత్రి పదవుల వరకు ఛాన్స్ ఉండగా.. ప్రస్తుతానికి నలుగుర్ని కేబినెట్‌లోకి తీసుకోవాలని సీఎం రేవంత్ భావిస్తున్నారట. ఈనెల చివరి వారం లేదా.. జులై మ్యెదటి వారంలో విస్తరణ ఉండనున్నట్లు సమాచారం.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి వద్ద కీలకమైన హెూం శాఖతో పాటు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ %డ%అర్బన్ డెవలప్‌మెంట్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, విద్య వంటి కీలక శాఖలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా శాఖలను కొత్త మంత్రులకు అప్పగించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే ఈ విషయమై ఢిల్లీ పెద్దలతో చర్చించగా.. విస్తరణకు అదిష్ఠానం ఓకే చెప్పిందని గాంధీ భవన్ వర్గాలు వెల్లడిస్తున్నారు. తొలి దశలో నలుగురికి మంత్రి పదవులు ఇచ్చి ఆ తర్వాత ఇద్దరిని తీసుకోనున్నట్లు సమాచారం. అయితే మంత్రి పదవుల రేసులో చాలా మంది ఉన్నా.. ప్రముఖంగా కొందరి పేర్లు వినిపిస్తున్నాయి. కుల, సామాజిక, రాజకీయ సమీకరణ నేపథ్యంలో కొత్తవారికి మంత్రి పదవులు కట్టబెట్టనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# నేటితో కవిత కస్టడీ ముగింపు.

## ఇంతలోనే మరో షాక్?




**నమస్తే హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కి సంబంధించి సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ శుక్రవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే.. ఆమెను రౌస్ అవెన్యూ కోర్టు ముందు తీహార్ జైలు అధికారులు హాజరుపరచనున్నారు. అయితే.. కవితకు మరోసారి జ్యుడీషియల్ కస్టడీ పొడిగించే అవకాశం ఉందని ఢిల్లీ వర్గాలు చెప్తున్నాయి. దీంతో.. శుక్రవారం ఈ కేసులో ఎలాంటి ట్విస్ట్ వెలుగు చూడనుందన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# రీజినల్ రింగు రోడ్డు పూర్తయ్యేది అప్పుడే..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ మణిహారంగా రీజినల్ రింగు రోడ్డు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ప్రాంతీయ రహదారి రాష్ట్రానికి సూపర్ గేమ్ ఛేంజర్ అని దీని ద్వారా సగం తెలంగాణ అభివృద్ధి చెందుతుందని పలు సందర్భాల్లో ప్రభుత్వ పెద్దలు వెల్లడించారు. రెండు భాగాలుగా నిర్మిస్తున్న ఈ రహదారి ఎప్పుడు పూర్తవుతుందనే అంశంపై తెలంగాణ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తాజాగా క్లారిటీ ఇచ్చారు. తాము రానున్న మూడున్నరేళ్లలో రీజినల్ రింగు రోడ్డు పూర్తి చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. రెండు రింగు రోడ్ల మధ్య రేడియల్ రహదారుల నిర్మాణానికి ప్రణాళికలు రెడీ చేస్తున్నామని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్ఆర్ఆర్‌పై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు. రోడ్డు నిర్మాణ మార్గంలోని కేబుళ్లు, పైపులైన్లు వంటి వాటి (యుటిలిటీస్ ఛార్జీలు) తరలింపు వ్యయాన్ని భరించేందుకు కేసీఆర్ నిరాకరించిందన్నారు. దాంతో రహదారుల పనులు ప్రశ్నార్థకంగా మారాయని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత యుటిలిటీస్ ఛార్జీలకు గాను రూ.340 కోట్లను చెల్లిస్తామంటూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో ప్రస్తుతం పనులు ముందుకు సాగుతున్నాయన్నారు. అవుటర్ రింగు రోడ్డు నిర్మాణంతో రాష్ట్రానికి గతంలో భారీగా పెట్టుబడులు వచ్చాయని మంత్రి గుర్తు చేశారు. ఆర్ఆర్ఆర్ పూర్తయితే పెద్దఎత్తున పెట్టుబడులు రానున్నట్లు తెలిపారు. తద్వారా హైదరాబాద్ పెట్టుబడుల హబ్‌గా మారుతుందని.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింతగా వృద్ధి చెందుతాయన్నారు.

# అర్వింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు



**నమస్తే హైదరాబాద్ :** ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు భారీ ఉపశమనం లభించింది. ఆయనకు రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.లక్ష పూచీకత్తుపై ప్రత్యేక న్యాయమూర్తి బెయిల్‌ను మంజూరు చేశారు. కేజ్రీవాల్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై అవెన్యూ కోర్టు వెకేషన్ న్యాయమూర్తి బిందు గురువారం విచారణ జరిపారు. బెయిల్‌పై తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేజ్రీవాల్ శుక్రవారం విడుదలయ్యే అవకాశం ఉంది.రూ.లక్ష బెయిల్ బాండ్ చెల్లించిన తర్వాత ఆయన విడుదలయ్యే అవకాశం ఉన్నది. ఆర్డర్‌పై 48గంటల పాటు స్టే విధించాలని ఈడీ కోరగా.. కోర్టు తిరస్కరించింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు మార్చి 21న కేజ్రీవాల్‌ను మద్యం పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆయన సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తిరిగి ఆయన జూన్ 2న తిహార్ జైలులో లొంగిపోయారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌ను స్మరించుకున్న రేవంత్‌రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన్ను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహోన్నతుడు జయశంకర్ అని సీఎం కొనియాడారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంతో పాటు జనాన్ని జాగృతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, తుది శ్వాస వరకు తెలంగాణ కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు. అందుకే తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు.తన అనుభవాన్ని మొత్తం తెలంగాణకు ధారపోసి, రాష్ట్ర ఏర్పాటుకు ముందే అన్ని రంగాల్లో మన రాష్ట్రానికి ఉన్న ఉజ్వల భవిష్యత్తును వీక్షించిన స్వాప్నికుడు జయశంకర్ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.


# తెలంగాణ పోలీసుల అరుదైన ఘనత..

## ఐక్యరాజ్య సమితి శాంతి భద్రతల విధులకు సెలెక్ట్




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ పోలీసులు అరుదైన ఘనత సాధించారు. విధుల్లో నిబద్ధత, వృత్తిపట్ల ఉన్న కమిట్ మెంట్.. చురుకుదనం లాంటి లక్షణాలతో సూపర్ పోలీస్ అనిపించుకోనున్నారు. ఈ క్రమంలోనే.. ఐక్యరాజ్య సమితి ద్వారా వివిధ దేశాల్లో నియమించే పీఎస్ కమిషన్ శాంతి భద్రతల విధులు నిర్వహించేందుకు తెలంగాణ పోలీసు శాఖకు చెందిన అధికారులు ఎంపికై అందరి చేత సూపర్ అనిపించుకుంటున్నారు. అయితే.. ఇందుకు సంబంధించిన పరీక్షలకు మొత్తం 22 మంది తెలంగాణ పోలీసులు హాజరవగా.. 19 మంది అధికారులు ఎంపికవటం విశేషం. ఈ పరీక్షల్లో సెలెక్ట్ అయిన పోలీస్ అధికారులు.. అంతర్గత భద్రత లోపించి శాంతి భద్రతలు అస్తవ్యస్తంగా ఉన్న దేశాల్లో ఈ అధికారులు ఏడాది పాటు విధులు నిర్వహించి అక్కడ శాంతి సామరస్యాలు నెలకొల్పేందుకు తమవంతు పాత్ర పోషించనున్నారు. కాగా.. న్యూ యార్క్ నుంచి వచ్చిన పోలీసు అధికారులు ఢిల్లీలో జూన్ 6 నుంచి 15 వరకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఇంగ్లీష్‌తో పాటు డ్రైవింగ్, ఫైరింగ్ వంటి అంశాల్లో పోలీసులకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో దేశవ్యాప్తంగా 225 హాజరవగా.. అందులో 164 మంది ఉత్తీర్ణులవటం గమనార్హం. ఇందులో 19 మంది అధికారులు తెలంగాణవాళ్లే ఉండటం గర్వకారణం. దీంతో.. తెలంగాణ పోలీసు శాఖకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు రానుంది.

# కీచక ‘ఎస్సై’ నీచ బుద్ధి.



**నమస్తే హైదరాబాద్ :** కాళేశ్వరం, జూన్ 20: మహిళా పోలీస్ కానిస్టేబుల్‌పై లైంగిక దాడులకు పాల్పడినందు గాను కాళేశ్వరం ఎస్సై భవాని సేన్‌ను సర్వీస్ నుంచి 2లో


# కీచక 'ఎస్సై' నీచ బుద్ధి.

శాశ్వతంగా తొలగిస్తూ మల్టీ జోన్ 1 ఐజీపీ ఏవీ రంగనాథ్ బుధవారం (జూన్ 19) ఉత్తర్వులు జారీచేశారు. కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా హెడ్ కానిస్టేబుల్ పై స్టేషన్ ఎస్సై భవాని సేన్ తుపాకీ చూపించి లైంగిక దాడికి పాల్పడినట్లు సదరు మహిళా హెడ్ కానిస్టేబుల్ పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. దీనిపై భూపాలపల్లి ఎస్పీ చేపట్టిన విచారణలో మహిళా హెడ్ కానిస్టేబుల్ పై సదరు ఎస్సై లైంగిక దాడికి పాల్పడినట్లుగా నిజనిర్ధారణ అయింది. దీనితో పాటు ఎస్సై భవాని సేన్ గత 2022 జులై మాసంలో లైంగిక వేధింపులకు పాల్పడంతో ఇతనిపై ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన పోలీస్ స్టేషన్‌లో మరో కేసు కూడా నమోదైంది.సదరు ఎస్సై తన హోదా అడ్డుపెట్టుకొని మరో ముగ్గురు మహిళా పోలీస్ కానిస్టేబుళ్లపై కూడా లైంగిక దాడులకు పాల్పడినట్లుగా ఆరోపణలు వచ్చాయి. ఎస్సై మహిళా సిబ్బందిపై వేధింపులకు పాల్పడడం అనేది పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట దిగజార్చే విధంగా ఉంది. ఎస్సై పై ఈ పరిస్థితుల్లో విచారణ చేయడం సరైన నిర్ణయం కాదనే ఆలోచనతో కాళేశ్వరం ఎస్. ఐ భవాని సేన్ పై ఎలాంటి విచారణ లేకుండానే భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ఆర్టికల్ 311 ప్రకారం సర్వీసు నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నట్లుగా మల్టీ జోన్ %×% ఐజీపీ ఏవీ రంగనాథ్ వెల్లడించారు.

## మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గొడిశాల సోమయ్య గౌడ్

## కార్యదర్శిగా నాగభూషణం చారి







మేడ్చల్ జిల్లా, మేడిపల్లి జూన్ 20 (నమస్తే హైదరాబాద్): మేడిపల్లి మండలం ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే (హెచ్ 143) మేడిపల్లి కార్యాలయంలో గురువారం నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గోశాల సోమయ్య గౌడ్, కార్యదర్శిగా నాగభూషణ చారి, ఉపాధ్యక్షులుగా బండ నరసింహ ,కోశాధికారిగా జిఎం కిషోర్, సంయుక్త కార్యదర్శి రాజపేట నవీన్ సహాయ కార్యదర్శి కూరెల్ల అరుణ్ కుమార్, సలహాదారులుగా మంద స్వామి దాస్ . కార్యవర్గ సభ్యులుగా రామబ్రహ్మం, రఘు, మల్లేశ్, ప్రకాష్, బుచ్చిరెడ్డి, కాంచన చారి సభ్యులందరి ఆమోదం మేరకు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సోమయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి నాగభూషణం చారి మాట్లాడుతూ టి యు డబ్ల్యు జె (హెచ్ 143)యూనియన్ సభ్యుల అందరితో కలిసికట్టుగా ఉండి సంఘం రాష్ట్ర జిల్లా స్థాయి నాయకుల ఆదేశాల మేరకు జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతానని యూనియన్ బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని వారు తెలిపారు

## పనిగిరి పంచాయతీ కార్యదర్శి అకాల మరణం



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి నాగారం మండలం పనిగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి జోగునూరి జిందగిరి అకస్మాత్తుగా మరణించాడు మూడు నెలల క్రితం తనకు హార్డ్ స్ట్రోక్ రావడంతో అనారోగ్యంతో బాధపడుతూ గురువారం అకాల మరణం చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో మృతిని కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి చిన్నతనంలోనే తల్లిదండ్రులు మరణించడంతో ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించారు అతనికి భార్య ఒక కుమారుడు ఉన్నారు .జిందగిరి మృతి పట్ల ఎంపీడీవో ధార శ్రీనివాస్ మండల పంచాయతీ కార్యదర్శులు ,మాజీ సర్పంచులు ,గ్రామస్తులు ,తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు

# ఆర్.ఎం.పి, పి.ఎం.పి లపై దాడులను నివారించాలి



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి గ్రామీణ వైద్యులపై ఇటీవల కాలంలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిర్వహిస్తున్న దాడులను నివారించాలని ఎలాంటి నోటీసులు లేకుండా దాడులు నిర్వహిస్తూ గ్రామీణ వైద్యాన్ని చిన్న భిన్నం చేస్తున్నారని ఈ విషయమై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా ఆర్ఎంపి అండ్ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీ నరసయ్య, జనరల్ సెక్రెటరీ పోలిశెట్టి రాజేందర్ ల అధ్వర్యంలో గురువారం సూర్యాపేటకు వచ్చిన నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కి వినతిపత్రం అందజేసామని. తిరుమలగిరి మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు జలగం రామచంద్ర గౌడ్ తెలిపారు గత కాంగ్రెస్ పాలనలో గ్రామీణ వైద్యులకు 1273 జీఓ ద్వారా శిక్షణ ఇచ్చినప్పటికీ నేటి వరకు సర్టిఫికెట్లు అందజేయలేదన్నారు. తమకు ఎలాంటి ఆధారం లేకపోవడంతో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న డాక్టర్లను కూడా జాతీయ మెడికల్ కౌన్సిల్ వారు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిక్షణ పూర్తి చేసిన గ్రామీణ వైద్యులకు సర్టిఫికెట్స్ అందజేసి వారి వైద్య సేవలు యదాతదంగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని గ్రామీణ వైద్యాన్ని నిర్లక్ష్యం చేయడం జాతీయ మెడికల్ కౌన్సిల్ కు తగ్గదని దాదాపు 40 వేల పైచిలుకు వైద్యులు గ్రామాలను నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. వీరిలో శిక్షణ పొందిన వారు 1100 మంది ఉన్నారని వీరందరిని కాపాడుతూ శిక్షణ పొందని మిగిలిన వారికి కూడా వారి వారి అర్హతలను బట్టి వయసును పరిగణలోకి తీసుకొని శిక్షణ పూర్తి చేసి గ్రామీణ వైద్యాన్ని బలోపేతం చేయాల్సిందిగా కోరారు. అందుకు ఎంపీ రఘువీరారెడ్డి సానుకూలంగా స్పందిస్తు ఈ విషయమై పార్లమెంటు సమావేశాల అనంతరం సంబంధిత మంత్రితో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారనీ తెలిపారు

## మోత్కూరు పిహెచ్సి ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరితుంగతుర్తి నియోజక వర్గ పరిది లోని మోత్కూర్ మండల కేంద్రం మున్సిపాలిటీ పరిధిలోని లోని పి ఏచ్ సి కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చి,శవ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం గాను వైద్య ,ప్రజా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కలిసి మంజూరి కొరకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

### అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 20: అఖిల భారత రైతు కూలీ సంఘం అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తుంగతుర్తి తహశీల్దార్ కార్యాలయంలో సినియర్ సహాయకులు నిర్మల కి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర రైతు వ్యతిరేక విధానాల మూలంగా నేడు రైతాంగ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని అలాగే ఖరీఫ్ సీజన్లో నకిలీ విత్తనాలను అరికట్టాలని అందుకు బాధ్యులైన వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టాలని రైతులకు సరిపడినన్ని ఎరువులు విత్తనాలు పురుగుమందులు వ్యవసాయ పరికరాలు సబ్సిడీలపై అందించాలని వ్యవసాయ రుణాలను రద్దుచేసి కొత్త రుణాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని పంటల గిట్టుబాటు ధరను ముందే ప్రకటించాలని సి2 ప్లస్ 50 స్వామినాథ సిఫారసునామాలు చేయాలని పంటల గిట్టుబాటు ధర ఎం ఎస్ పి చట్టాన్ని అమలు చేయాలని ఫజల్ బీమా రైతు పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని అన్ని రకాల పంటలపై 500 రూపాయల బోనస్ ను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని వివిధ రకాల రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కారం చేసి రైతాంగని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఎస్.డి.ఎల్.సి. నాయకులు తడకమల్ల సంజీవ్, చిప్పలపల్లి మధు, జిలకర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరిజాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా తిరుమల గిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు లో ప్రాథమిక పాఠశాలలో , వశిష్ట స్కూల్ లో విద్యార్థిని,విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేసిన. మున్సిపల్ ఛైర్పర్సన్ శాగంటి అనసూయ రాములులిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2015 లో పోలిస్తే పిల్లలలో నులిపురుగుల ప్రివలెన్స్ రేట్ 2023 లో భారీగా తగ్గిందని, ఇంతటి ప్రగతి సాధించడం ఉపాధ్యాయుల సహాయ సహకారాలు,వైద్యుల వల్లనే సాధ్యమైందన్నారు. అదేవిధంగా నులిపురుగుల నివారణ ఆవశ్యకత గురించి వివరిస్తూ పిల్లల్లో నులి పురుగులు ఉంటే వారు బలహీనంగా ఉండి వయస్సుకు తగిన విధంగా ఎదుగుదల ఉండదు అన్నారు. అందుకే విద్యార్థినీ విద్యార్థులు అందరూ నులిపురుగుల నుండి విముక్తి పొందడానికి ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామదుర్గ రెడ్డి బిచ్చు నాయక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 20 :నులి పురుగులను నివారిస్తే నే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఎంఈఓ బోయినీ లింగయ్య, ఎంపీఓ భీమ్ సింగ్ నాయక్ అన్నారు. నులి పురుగుల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. చిన్నారులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నీలా రాణి, డాక్టర్ లింగమూర్తి, పీహెచ్ఎన్ సైదమ్మ, వైద్య సిబ్బంది భారతి, చారి పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చర్లలో ఛత్తీస్‌గఢ్ పోలీసుల సోదాలు..



నమస్తే హైదరాబాద్ : మావోయిస్టుల కదలికల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు సోదాలు నిర్వహించారు. కొరియర్లుగా అనుమానిస్తున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని బీజాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దర్గా సేవా సన్నిధి ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ

నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి కాజీపేట మండలం .దర్గా కాజీపేట చెందిన సేవా సన్నిధి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దర్గా కాజిపేట్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం తెలుగు ఉర్దూ, మీడియం లో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. చిన్ననాటి స్నేహితులు వాట్సప్ గ్రూపుగా ఏర్పడి ప్రతినెల కొంత డబ్బును పోగు చేసి అలా వచ్చిన సొమ్ముతో సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆరు నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా మూడు పుస్తకాలను అందిస్తుంది కానీ ప్రాథమిక పాఠశాలలో చదివే ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు ఇవ్వడం లేదు. ఇది గమనించి సంస్థ ప్రతినిధులు వారు నెలనెల పోగు చేసుకున్న సొమ్ముతో 130 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు అందించారు. గ్రూప్ ముఖ్య అడ్మిన్ రాజన్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిరిమల రాధాకృష్ణ కందగట్ల సత్యనారాయణ, చందు, రవి ప్రసాద్ , అడ్డగట్ల



విజయ్,రామచంద్రం మురళీకృష్ణ, ఎస్ శ్రీనాథ్, బి రమేష్, ఎం శ్రీనివాసరావు, బిక్షపతి, రవీందర్, పోరండ్ల నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాధాకృష్ణ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు రాకూడదని ప్రతిభ ఉంటే చదువుతూ పేదరికం జయించవచ్చు అని చెప్పారు. పెదవి విద్యార్థులకు సహాయం చేయడానికి ఎప్పుడూ తమ సంస్థ ముందుంటుందని సత్యనారాయణ అన్నారు. పేద విద్యార్థుల చదువుకు తమవంతుగా ప్రతి ఒక్కరు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని రామచంద్రం అన్నారు

# ఘనంగా ధరావత్ సురేష్ నాయక్ పుట్టినరోజు వేడుకలు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా శాలువా కప్పి కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు . ఈ సందర్భంగా నల్ల శ్రీరాములు మాట్లాడుతూ. కార్యకర్తగా ఉండి కాంగ్రెస్ జెండా పట్టుకుని ఎత్తిన జెండా ఎడవకుండా ప్రజల కోసం పనిచేసే నాయకుడు అన్నా అంటే నేనున్నానని ముందడుగు వేసి ప్రతి కార్యకర్తకు ఏ ఆపద వచ్చిన ఆదుకునే నాయకుడు కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోని. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిగిల్ల వెంకన్న, దుద్దుల సత్తయ్య,వెంకన్న, నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- **పర్వతాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు పంపిణీ.**
- **మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**

మేడ్చల్ జిల్లా, మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...విద్యార్థి దశలోనే భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని ఉన్నత చదువులు చదువుకొని లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి దాతల సహకారంతో పాటు నగర పాలక సంస్థ ప్రత్యేక నిధులు కేటాయించి కిచెన్ షెడ్,ప్రహరీ గోడ, చిల్డ్రన్స్ ప్లే ఏరియా,మరుగుదొడ్లు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం




జరిగిందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి అవసరమైతే విద్యా వాలంటీర్లను నియమించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోడిగే స్వాతి కృష్ణ గౌడ్, కొల్తూరి మహేష్, బచ్చ రాజు,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి,కో ఆప్షన్ జగదీశ్వర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండి సతీష్ గౌడ్,జావీద్ ఖాన్,యాసారం మహేష్, శ్రీనివాస్,కిరణ్ కుమార్, వెంకన్న, జోగి రెడ్డి, శంకర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# కేఫ్ ప్రారంభించిన మంత్రి సీతక్క



ఘాట్ కేసర్ జూన్ 20 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్, యంనంపేటలో చాయ్ బంక్ కేఫ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇద్దరు యువకులు అఫీమ్ పాషా, శరత్ బాబు తమ సొంత నిధులతో చాయ్ బంక్ కేఫ్ ప్రారంభించడం మంచి పరిణామమని అన్నారు. ఇలాంటివి మరిన్ని బ్రాంచీలు ప్రారంభించి, అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. అదేవిధంగా కస్టమర్ల నమ్మకంతో నాణ్యమైన ఆహారాన్ని అందించి, వారి మన్ననలు పొందాలని. ఒకరి మీద ఆధారపడకుండా, ఉద్యోగం రాలేదని ఖాళీగా ఉండకుండా ఉద్యోగం వచ్చేవరకు, తమ సొంత కాళ్లపై నిలబడి, యువత ముందుకు సాగాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, రేవంతన్న సైన్యం సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటికాల కృష్ణారెడ్డి, పోచారం మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, యమనంపేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సహదేవ్, రాజీవ్ గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గోకారం ఆంజనేయులు గౌడ్, జాఫర్ హుస్సేన్, పోలగోని కృష్ణ గౌడ్, కొండల్ గౌడ్, కృష్ణ నాయక్ మరియు నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలి

## బోడుప్పల్ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప కురుమ



మేడిపల్లి,జూన్ 20 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణ రాష్ట్ర విప్,ఆలేరు ఎమ్మెల్యే,బీసీ సామాజికవర్గానికి చెందిన బీర్ల అయిలయ్యకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని బోడుప్పల్ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప కురుమడిమాండ్ చేశారు.గురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని తన కార్యాలయంలోవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..బీఆర్ఎస్ అసమర్థ పాలన కారణంగా2014 నుంచి ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి లో వెనకబడిందనిమండిపడ్డారు. బీసీ సామాజికవర్గానికి చెందిన బీర్ల అయిలయ్యనుఅసెంబ్లీ ఎన్నికల్లో ఓడించేందుకుబీఆర్ఎస్ లోని బడా నేతలంతాఏకమైనా..ప్రజలు ఆయనకు మద్దతుగానిలిచారన్నారు. రాష్ట్రంలో 55 లక్షలకు పైగా జనాభా కలిగిన కురుమ సామాజిక వర్గానికి చెందినవాడన్నారు. 1940లో కాంగ్రెస్ ను రాష్ట్రంలో మొదటిసారిగా కొల్లూరి మల్లప్ప కురుమ ప్రారంభించి అధ్యక్షుడిగా కొనసాగాడని, తెలంగాణ తొలిఅమరుడు దొడ్డి కొమురయ్య కురుమ త్యాగాలను గుర్తించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ కురుమ సామాజిక వర్గంతో ముడిపడి ఉందని,అసెంబ్లి ఎన్నికల్లో గొల్లకురుమలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు.వారిప్రతినిధిగా ఉన్న బీర్ల అయిలన్న కు మంత్రి వర్గంలో అధిష్టానం అవకాశం ఇస్తుందనిఆశిస్తున్నామన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చుని నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ తుంగతుర్తి డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంములో చీమల వెంకన్న వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా ఆయిల్ ఫామ్ మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టి మొక్కలునాటుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయుతిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువ,కోతుల, బెడదలేదు అన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# నీట్ ప్రశ్న పత్రాల లీకేజీ బాధితులను శిక్షించాలి




నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి ధర్మసాగర్ నీట్ ప్రశ్న పత్రాల లీకేజీ బాధితులను శిక్షించాలని హానుమకొండ జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అన్నారు ధర్మసాగర్ మండల కేంద్రంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్ ప్రశ్న పత్రాల లీకేజీ చేసిన గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వెంటనే విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ధర్మ సార్ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమమును చేపట్టడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ సిపిఐ ధర్మ సార్ మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్ గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి మాలోతి శంకర్ నాయక్ %దీనిఎబ% రాష్ట్ర సమితి సభ్యురాలు బండ్లోజు రాజమణి సిపిఐ సీనియర్ నాయకులు బట్టు మల్లయ్య గ్రామ కార్యదర్శి గ్రామ శాఖ కార్యదర్శి చిలుక బాబు మర్రిపల్లి అంకుష్ గోకల రాజయ్య గడ్డం ప్రతాప్ సునీల్ గట్టయ్య భాషా తదితరులు పాల్గొన్నారు

